Assembles Of The Living Elohim (1. Tim 3:15) India presents............

ఆచార సాంప్రదాయములకు కాదు....వాక్యమునకు ప్రాధాన్యత ఇవ్వండి..!

Satyamunakai Poratam REGD. No. 67970 / 97

# సత్యమునకై పోరాటం

Regd. Monthly Newspaper 67970/97
**Postal Regd. No. H/APM/01/2011-2014**
Valid upto 12/2014
Posted on 30th of Every Month
**Annual Subscription Rs. 100/-**
To :

**Editor & Publisher:**
Bro. Isaac E. Kusuma
Malikipuram-533 253
E.G.Dist., A.P., India

**Founder&President:**
A.O.T.L.E-India
Marriage Registrar
www.aotle-india.org

E-Mail : satyamunakaiporatam@gmail.com
E-Mail : isaacekusuma@gmail.com
Phone : 98493 85038
Free Phone : 92989 03470

VOLUME : 14 SEBAT-ADAR 5774 (DECEMBER 2013) PAGES:4 ISSUE 184

హెచ్చరిక:- ఈ పత్రిక ఖండితముగా సత్యాన్వేషుల కొరకు మాత్రమే గాని క్రైస్తవ మతశాఖల వారి కొరకు కాదు

# డిశెంబర్ 25న ఎవరు పుట్టారో మీకు తెలుసా?

**డిశెంబర్ నెల వస్తుండగానే మనకు తరచుగా వినిపించే మాట క్రిస్ట్‌మస్. "మాస్సె(క్రిష్ట"** అను రెండు లాటిన్ పదములనుండి క్రిస్ట్‌మస్ అనే మాట వచ్చింది. క్రిస్ట్‌మస్ అనగా **"క్రిస్టోస్"** మాస్ అంటే **"సూర్యదేవుని పండుగ"** అని అర్థం, ఈ తప్పుడు పండుగను క్రీ॥శ 354లో లైబేరియస్ మరియు కాన్‌స్టంటైన్ చక్రవర్తి మొదలగువారు డిశెంబర్ 25న క్రీస్తు జన్మదినంగా చేయాలని సంఘాలకు ఆదేశించారు. అపోస్తలులు ఎవరూ దీనిని ఆచరించలేదు. మెస్సీయ ఆచరించమని బైబిలులో ఎక్కడా ఆజ్ఞాపించలేదు. ఎన్‌సైక్లోపీడియాలన్నీ ఇది క్రైస్తవుల/యూదుల పండుగ కాదని ఖండిస్తున్నవి.

The Roman Bishop Liberius is said to have chosen December 25 as the birthday of Jesus in about 350 A.D. In 360 A.D Emperor Constantine, follower of Mithras, converted to Christianity after seeing a vision of a cross of Light against the sun with a sign that said - "By this sign shall you conquer." He conquered Rome, established Christianity as the state religion and declared December 25 as the birthday of Christ. He also introduced Sunday as a holy day in a new seven day week.

నిమ్రోదు తన తల్లియైన సెమిరామిస్‌తో అక్రమ సంబంధం వలన అతని మరణానంతరము తమ్మూజు అను బిడ్డను కనినది. ఈ సెమిరామిస్ (ఆకాశపు రాణి) నిమ్రోదు మరణానంతరం ఆత్మరూపిగా సంచరించుచున్నాడనియు, చనిపోయి సూర్యునిలో ఐక్యమైపోయిన నిమ్రోదు తన గర్భం ద్వారా తన ప్రజలను ఏలుటకు వచ్చుచున్నట్లుగాను, ఎండిపోయిన ఒక మొద్దునుండి సతతహరిత వృక్షము(ఇదే క్రిస్మస్ చెట్టు) మొలిచినట్లును ఆ పచ్చని చెట్టు క్రిందనున్న బాలునికి ప్రజలందరూ కానుకలు అర్పించుచుండుటయు, ఆ పచ్చని వృక్షమును ఆరాధన స్థలమందుంచిన యెడల నిమ్రోదు దీవెనలు ఉంచుననియూ కలగని ప్రజలకు బోధించినది. డిశెంబర్ 24రాత్రి తమ్మూజు పుట్టగా డిశెంబర్ 25న అతనికి T-Mass (Tammuz-Mass) అను పేరుతో పండుగ జరుపమొదలిడిరి. అంతకు ముందు ఇది యూలీ పండుగ తరువాత ఇదే పండుగ X-Mass అటుతరువాత రోమన్ కథోలిక్ మత గురువులు ద్వారా XT-Mass (Christ-Mass) క్రిస్ట్‌మస్‌గా అవతారమెత్తింది.

"సిరి" అనే ఒకామె ఇచ్చిన చరిత్ర సారాంశంలో **"యూరఫ్ వాళ్ళు తమవైన ఆచారాలను, సాంప్రదాయాలను క్రైస్తవ్యంలో కలిపేసారు. విగ్రహారాధికులైన/అన్యులైన సూర్యదేవుని పండుగను యేసు పుట్టుకకు మెలిపెట్టి ఆచరిస్తున్నారు."**



**దీపాలు, కొవ్వొత్తులు:-** ధీర్ సాంప్రదాయంలో ఇవి సూర్యునికి గుర్తు

**క్రిస్మస్ తాత:-** 5వ శతాబ్దానికి చెందిన సన్యాసి నికోలాస్ డచ్ దేశస్థుడు. ఇతనికి పిల్లలంటే ఇష్టం. పేద పిల్లలకు బహుమతులు ఇచ్చేవాడు. ఈయనకు సెయింట్ నికోలాస్ అని పేరు. డచ్ భాషలో దీనిని సాంట్ నిక్లాస్ అని ఉచ్చరిస్తారు. అదే "శాంతాక్లాజ్" గా మారిపోయింది.




**క్రిస్మస్ ట్రీ:-** ఇది జర్మనీలో పుట్టిన ఆచారం. 8-9 శతాబ్దాలలో సెయింట్ బొనిఫెస్ అనే క్రైస్తవ సన్యాసి ఫిర్ చెట్టుకొమ్మలతో **"క్రిస్మస్ చెట్టు"** మొట్టమొదటిసారిగా తయారుచేసాడు. భూతప్రేతాలు రాకుండా పచ్చనిచెట్లతో అలంకరించుకొనే ఆచారం యూరఫ్‌లో ఉంది.

**గ్రీటింగ్ కార్డు:-** 1843లో జాన్ కాల్‌కట్ హొర్స్‌లే అనే ఇంగ్లిష్ చిత్రకారుడు మొట్టమొదటిసారిగా క్రిస్ట్‌మస్ కార్డు తయారుచేసాడు. ఆ సంవత్సరము వెయ్యికార్డులు మాత్రమే లండన్‌లో అమ్ముడయ్యాయి.




In 1843 an edition of 1,000 of these Christmas cards was placed on sale in London. They were printed in lithography by Jobbins of Warwick Court, Holborn, London, and hand-colored by a professional "colourer" named Mason.

The sending of greeting cards at Christmas began in the Victorian era. Although wood engravers produced prints with religious themes in the European Middle Ages, the first commercial Christmas and New Year's card is believed to have been designed and printed in London, England in 1843.

**John Callcott Horsley** (1817-1903), a British narrative painter and a Royal Academician, designed the very first Christmas and New Year's card at the request of his friend Sir Henry Cole (the first director of the Victoria and Albert Museum). Cole suggested the idea of a specially designed form of greeting to send to friends at Christmas. In 1843 an edition of 1,000 of these Christmas cards were printed and placed on sale in London. They were printed in lithography by Jobbins of Warwick Court, Holborn, London, and hand-colored by a professional "colourer" named Mason. The cards were published under Sir Henry Cole's nom de guerre, "Felix Summerly"-by his friend Joseph Cundall, of New Bond Street.

**కారల్స్:-** యివి ప్రాచీన గ్రీకు నాట్యం కోరాలిస్‌లోనుండి పుట్టింది. ఫ్రెంచి వారు వేణు వాద్యాన్ని తీసేసి పాటను బోధించారు. అవే కీర్తనలు (కారల్స్)గా ప్రచారంలోకి వచ్చాయి.

**నక్షత్రం:-** కూడా అన్య ఆచారాలలో ఒకటి. ఇది సూర్యదేవుని జన్మదినం (వాటిలస్ ఇన్ విక్టీ) ఇది చరిత్ర చెపుతున్న సాక్ష్యం.

ఇక క్రైస్తవ బోధకుల అబద్ధాలంటారా? లూసీఫర్‌గాడ్ని మించిపోయారు. ఆది అపోస్తలులు అనంతరం అనేకమంది అబద్ధబోధకులు (మత్తయి 24:11, 1యోహాను 4:1) బయలుదేరి అనేకమందిని (మత్తయి 7:13) మోసపర్చుచూ నాశనమునకు నడుపుచున్నారు. ఈ అనేకులు ఒకానొక దినమున మేము నీ నామములో ప్రార్థించలేదా? నీ నామంలో దయ్యములను వెళ్ళగొట్టలేదా, మేము నీ ప్రజలమే గదా అని అంటారు. అయితే పరమతండ్రి అంటున్నాడు-**"అక్రమము చేయువారలారా మీరెవరో నేనెన్నడును ఎరుగనని"** వారితో చెప్పును. ఎందుకంటే క్రమము కానిదానిని వెంబడించువారు పరలోకం చేరరు. మత్తయి 7:21-23. అవి గ్రీటింగ్ కార్డులు కాదు వాక్యం తెలియకుండా చీట్ చేస్తున్న చీటింగ్ కార్డులు. క్రిస్ట్‌మస్ క్యాసెట్లు "ఏమి తెచ్చావు క్రిస్మస్ తాతా?" బైబిల్లో ఎక్కడున్నాడో ఈ తాతను కాస్త చూపించమని ఆ రచయితను అడగండి. చర్చిలోను, క్యాసెట్లలోను, రేడియోల్లోను, టి.విల్లోను, పత్రికల్లోను ఎలా మోసం చేస్తూ ప్రసంగాలు చేస్తున్నారో ప్రజలే తెల్సుకోవాలి. లోలోపల ఐక్యత లేకపోయినా **"ఐక్య క్రిస్మస్"**కి మాత్రం వీరి ఐక్యత చూస్తుంటే మెస్సీయను మ్రానుకెక్కించండి అని ఏక కంఠంతో కేకలు వేసిన వారి ఐక్యత వలె ఉంటుంది. తప్పుడు పనులు చేయడానికి ఉన్నంత ఐక్యత మంచికిలేదు. తప్పుడు ప్రచారానికి జనం ఎక్కువే ఉంటారు (యిర్మీయా 20:10). మెస్సీయ $33^{1/2}$ సం॥లు ఈ లోకంలో జీవించాడనీ, $3^{1/2}$ సం॥లు సేవ చేసాడని చెపుతారు గదా? మరి డిశెంబర్ 25న పుడితే ఆయన మరణం వీరి బోధ ప్రకారం 6 నెలల తర్వాత అయిన జూన్ 25న వీరికి గుడ్‌ఫ్రైడే రావాలి గదా! మీ చరిత్రలో ఎప్పుడైనా వచ్చిందా? అక్కడా మోసమే, అదీ మోసమే. గుడ్‌ఫ్రైడే ఈస్టర్ సన్‌డే మోసాన్ని కూడా మీరు గుర్తించాలి. ఇక సంస్థానాధిపతులు, రెవరెండ్లు, డాక్టర్లు, సూపర్‌వైజర్‌లు, బిషప్పులు, సువార్తికులు, పాస్టర్లు... వీరి బోధలు వింటుంటే భలే హాస్యాస్పదంగా ఉంటాయి. "గొఱ్ఱెల కాపరులు మంట కాచుకుంటున్నారట, అది చలికాలమట, పశువులశాలలో మరియమ్మ మెస్సీయను ప్రసవించిందట", మరి ఎక్కడ ఉన్నాయో ఈ ఘోరమైన అబద్ధములు? ఏ బైబిలులో చదివారో ఈ పచ్చి అబద్దాలు?

1. మంట కాచుకుంటున్నారా? మంద కాచుకుంటున్నారా? లూకా 2:8
2. చలికాలమా? ఎక్కడుంది ఈ మాట బైబిల్లో? రిఫరెన్సు చూపించండి. (అసలు చలికాలం, చలిమంట మార్కు 14:67, లూకా 22:55, యోహాను 18:18లో ఉంది. అది 6 నెలల తరువాతైన నీసాను మాసం (మార్చి ఏప్రిల్) నెలల మధ్యలో వస్తుంది.
3. పశువులశాలలో మరియమ్మ మెస్సీయను ప్రసవించిందా? లూకా 2:6,7లో అలాగే వ్రాసివుందా?

**అయితే మరి మెస్సీయ ఎప్పుడు పుట్టాడు అంటారా! చాలా సింపుల్:**

పస్కా పశువునకు సాదృశ్యమైన మెస్సీయ బైబిలు మొదటి నెలయైన నీసాను/అబీబు 14వ తేదీన చనిపోయాడు. ఇక్కడనుండి 6నెలలు క్రిందికి వెళితే అదే ఆయన జననం. ఆయన మరణదినం బైబిలు మొదటి నెలయైన నీసాన్ 14వతేదీ. ఆయన ఈ భూలోకంలో జీవించిన కాలం $33^{1/2}$ సం॥రాలు. అంటే ఆయన మరణానికి-జననానికి 6నెలల వ్యత్యాసం ఖచ్చితంగా ఉంటుంది. ఆ లెక్క ప్రకారం నీసాన్ 14న ఆయన చనిపోతే ఏతనీమ్ 15న ఆయన జన్మదినమవుతుంది. అది బైబిలు నెలల ప్రకారం ఏతనీమనే ఏడవ నెల 15వ తేదీ పౌర్ణమి. అదే పర్ణశాలల పండుగ మొదటిదినం.

| | | | |
|---|---|---|---|
| 1వనెల | నీసాన్/అబీబ్ | ఎస్తేరు 3:7 | మరణం |
| 2వనెల | జీఫ్ | 1రాజులు 6:1 | |
| 3వ నెల | సీవాన్ | ఎస్తేరు 8:9 | |
| 4వ నెల | తమ్మూజ్ | జెకర్యా 8:19 | 6నెలల గ్యాప్ |
| 5వ నెల | అవ్ | యిర్మీయా 52:12 | |
| 6వ నెల | ఏలూలు | నెహెమ్యా 6:15 | |
| 7వ నెల | ఏతనీము | 1రాజులు 8:2 15 | జననము |

ఏతనీమనే ఏడవ మాసం మనకు సెప్టెంబర్-అక్టోబర్ నెలలో వస్తుంది. ఎపుడూ డిశెంబర్‌లో రాదు. మోసపోకుడి. యావె వెక్కిరింపబడడు. మనుష్యుడు ఏమి విత్తునో ఆ పంటనే కోయును. గలతీ 6:7

**అబద్ధబోధకుల క్రిస్మస్ నుండి బయటకు రండి. వారి పాపంలో పాలిభాగస్తులు కాకుడి.**

# యషువ మెస్సీయ జన్మదినము

డిశెంబరు 25న మెస్సీయ పుట్టలేదనే సంగతి క్రిస్టమస్ గురించి బోధించేవారికి, ఆచరించేవారికి తెలుసు బైబిలు వాక్యాధారములు ఏమీలేవు. ఇది కేవలం రోమన్ కథోలిక్కులు గుడ్డిగా ప్రవేశపెట్టినదే గాని, చారిత్రాత్మక ఋజువులుగాని వాక్యాధారములుగాని లేవు. గనుక డిశెంబర్ 25 అనునది 100% సాతాను బోధ. ఇది సాతాను బోధకుల ఆచార సంప్రదాయం మాత్రమే.

అయితే బైబిల్లో ఆయన జననమునకు ఆధారములు ఉన్నవి దయతో క్రింది భాగములోని పటమును జాగ్రత్తగా పరిశీలించమపవి చేయుచున్నాను. బాప్తీస్మమిచ్చు యోహాను యషువ మెస్సీయ యొక్క జనములు ఎలా ముడిపడియున్నవో, అది ఎలా వేద సమ్మతమో గ్రహించగోరుచున్నాము.

జెకర్యా "అబీయా" తరగతికి చెంది యాజక క్రమము జరిగించుచుండగా యావెదూత వచ్చి అతనితో మాట్లాడినట్లుగా మనం లూకా 1:5–23 నందు చదవగలము.

రాజైన దావీదు యాజకులను 24 తరగతులుగా విభజించినట్లు 1దిన 24:7–18 ఋజువుపర్చుచున్నది. అందులో అబీయా తరగతి ఎనిమిదవ పక్షమునకు వచ్చుచున్నది అంటే ఈ జెకర్యా యూదుల నాల్గవ నెలయైన తమ్మూజు 16వ తేదీనుండి 29వ తీదీ వరకు అతను తన యాజకత్వం జరిగించవలసియున్నాడు. జరిగించుచున్న సందర్భములోనే యావెదూత యోహాను యొక్క జననమును గూర్చి తెలిపినాడు.

తన యాజకత్వం ముగించుకొని అవ్ అను ఐదవ మాసము 1వ తేదీకి ఇల్లు చేరినాడు. లూకా 1:23 అదే రోజు తన భార్యయైన ఎలిసబెతు గర్భము ధరించి అయిదు నెలలు ఇతరులకు కంటపడకుండెను. లూకా 1:24,25

ఎలీసబెతుకు ఆరవ నెల సమయంలో కన్య మరియకు మెస్సీయ జననవార్త గబ్రియేలను యావె దూత ద్వారా తెలుపబడెను. లూకా 1:26–38 వైద్య శాస్త్ర రీత్యా మగశిశువు 280 దినములకు జన్మించును. వీరి నెలల తారతమ్యమును సమయమును గమనించండి.

## ఎలిసబెతు

| | | | |
|---|---|---|---|
| 1. | 5వ నెల | అవ్ | 30 దినములు |
| 2. | 6వ నెల | ఏలూల్ | 29 దినములు |
| 3. | 7వ నెల | ఏతనీమ్ | 30 దినములు |
| 4. | 8వ నెల | బూల్ | 29 దినములు |
| 5. | 9వ నెల | కిస్లేవ్ | 30 దినములు |
| 6. | 10వ నెల | టెబేత్ | 29 దినములు |
| 7. | 11వ నెల | శెబాట్ | 30 దినములు |
| 8. | 12వ నెల | అదార్ | 29 దినములు |
| 9. | 1వ నెల | నీసాన్ | 30 దినములు |
| 10. | 2వ నెల | జీవ్ | 14 దినములు |
| | | | 280 దినములు |

బాప్తీస్మమిచ్చే యోహాను బైబిల్ క్యాలెండర్ ప్రకారం యూదుల 2వ నెలయైన జీవ్ (ఏప్రిల్–మే) 14వ తేదీన జన్మించాడు.

## కన్య మరియ

| | | | |
|---|---|---|---|
| 1. | 10వ నెల | టెబేత్ | 29 దినములు |
| 2. | 11వ నెల | శెబాట్ | 30 దినములు |
| 3. | 12వ నెల | అదార్ | 29 దినములు |
| 4. | 1వ నెల | నీసాన్ | 30 దినములు |
| 5. | 2వ నెల | జీవ్ | 29 దినములు |
| 6. | 3వ నెల | సీవాన్ | 30 దినములు |
| 7. | 4వ నెల | తమ్మూజ్ | 29 దినములు |
| 8. | 5వ నెల | అవ్ | 30 దినములు |
| 9. | 6వ నెల | ఏలూల్ | 29 దినములు |
| 10. | 7వ నెల | ఏతనీమ్ | 15 దినములు |
| | | | 280 దినములు |

యషువ మెస్సీయ బైబిల్ క్యాలెండర్ ప్రకారం ఏడవ నెలయైన ఏతనీమ్ (సెప్టెంబర్–అక్టోబర్) 25వ తేదీన జన్మించెను.

**ఏతనీమ్ అనే ఏడవ మాసం మనకు సెప్టెంబర్–అక్టోబర్ నెలలో వస్తుంది. ఎన్నడూ డిశెంబర్‌లో రాదు. గనుక డిశెంబర్ 25న మెస్సీయ పుట్టలేదని వాక్యము చెప్పుచున్న నగ్న సత్యము. మీకు వాక్యం కావాలా? సాతాను ఆచారం కావాలా? మీరే నిర్ణయించుకోండి.**

## యషువ మెస్సీయ జననము తెలుపు పట్టీ, ఇంగ్లీష్ నెలలు, తెలుగు నెలలుకి సరిపోవు హెబ్రీ నెలలు (బైబిల్ నెలలు)

| మార్చి-ఏప్రిల్ | ఏప్రిల్-మే | మే-జూన్ | జూన్-జూలై | జూలై-ఆగస్ట్ | ఆగస్ట్-సెప్టెంబర్ | సెప్టెంబర్-అక్టోబర్ | అక్టోబర్-నవంబర్ | నవంబర్-డిశెంబర్ | డిశెంబర్-జనవరి | జనవరి-ఫిబ్రవరి | ఫిబ్రవరి-మార్చి |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| చైత్రము | వైశాఖము | జ్యేష్ఠము | ఆషాడము | శ్రావణము | భాద్రపదము | ఆశ్వయుజము | కార్తీకము | మార్గశిరము | పుష్యము | మాఘము | ఫాల్గుణము |
| 1వ నెల 30<br>1దిన॥ 27:2 | 2వ నెల 29<br>1దిన॥ 27:4 | 3వ నెల 30<br>1దిన॥ 27:5 | 4వ నెల 29<br>1దిన॥ 27:7 | 5వ నెల 30<br>1దిన॥ 27:8 | 6వ నెల 29<br>1దిన॥ 27:9 | 7వ నెల 30<br>1దిన॥ 27:10 | 8వ నెల 29<br>1దిన॥ 27:11 | 9వ నెల 30<br>1దిన॥ 27:12 | 10వ నెల 29<br>1దిన॥ 27:13 | 11వ నెల 30<br>1దిన॥ 27:14 | 12వ నెల 29<br>1దిన॥ 27:15 |
| నీసాన్<br>ఎస్తేరు 3:7 | జీవ్<br>1రాజులు 6:1 | సీవాన్<br>ఎస్తేరు 8:9 | తమ్మూజ్<br>జెకర్యా 8:19 | అవ్<br>ఎజ్రా 7:9 | ఏలూల్<br>నెహెమ్యా 6:15 | ఏతనీమ్<br>1రాజులు 8:2 | బూల్<br>1రాజులు 6:38 | కిస్లేవ్<br>నెహెమ్యా 1:1 | టెబేత్<br>ఎస్తేరు 16 | శెబాట్<br>జెకర్యా 1:7 | ఆదార్<br>ఎస్తేరు 3:7 |
| పస్కా<br>పు.రొ పండుగ | | పెంతెకోస్తు<br>పండుగ | | | | పర్ణశాలల<br>పండుగ | | | | | |

## రాజైన దావీదు ద్వారా సంవత్సరమునకు 24 తరగతులుగా విభజించబడిన యాజకులు వారి పక్షకాలములు 1దినవృత్తాంతములు 24:7-18

| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 | 15 | 16 | 17 | 18 | 19 | 20 | 21 | 22 | 23 | 24 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| యెహోయారీబు | యెదాయా | హారీము | శెయోరీము | మల్కీయా | మీయామిను | హక్కోజు | **అబీయా** | యేషూవ | షెకన్యా | ఎల్యాషీబు | యాకీము | హుప్పా | యెషెబాబు | బిల్గా | ఇమ్మేరు | హెజీరు | హప్పిస్సేసు | పెతహయాకు | యెహెజ్కేలు | యాకీను | గామూలు | దెలాయ్యా | మయజ్యా |
| 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 | 1-15 | 16-30 | 1-15 | 16-29 |
| | | | | | | | లూకా 1:5<br>లూకా 1:8 | ఎలీసబెతుకు<br>మొదటినెల | | ఎలీసబెతుకు<br>రెండవ నెల | | ఎలీసబెతుకు<br>మూడవ నెల | | ఎలీసబెతుకు<br>నాలుగవ నెల | | ఎలీసబెతుకు<br>ఐదవ నెల | | ఎలీసబెతుకు<br>ఆరవ నెల | | ఎలీసబెతుకు<br>ఏడవ నెల | | ఎలీసబెతుకు<br>ఎనిమిదవనెల | |
| ఎలీసబెతుకు<br>తొమ్మిదవ నెల | | ఎలీసబెతుకు<br>పదియవనెల<br>14వ తేదీకి 280 రోజులు | | | | | | | | | | | | | | | | కన్యమరియకు<br>మొదటి నెల | | కన్యమరియకు<br>రెండవ నెల | | కన్యమరియకు<br>మూడవ నెల | |
| కన్యమరియకు<br>నాల్గవ నెల | | కన్యమరియకు<br>ఐదవ నెల | | కన్యమరియకు<br>ఆరవ నెల | | కన్యమరియకు<br>ఏడవ నెల | | కన్యమరియకు<br>ఎనిమిదవనెల | | కన్యమరియకు<br>తొమ్మిదవ నెల | | కన్యమరియకు<br>పదవనెల<br>15వ తేదీకి 280 రోజులు | | | | | | | | | | | |

**ఎలీసబెతు అవ్ అనే ఐదవ నెలలో గర్భం ధరించి జీవ్ అనే రెండవ నెల 14వ తేదీకి 280 రోజులు పూర్తి చేసుకుని బాప్తీస్మమిచ్చే యోహానుకు జన్మనిచ్చింది.**

**కన్య మరియ టెబేత్ అనే పదవ నెలలో గర్భం ధరించి ఏతనీమ్/టిష్రి అనే 15వ తేదీకి 280 రోజులు పూర్తిచేసుకుని లోకరక్షకుడైన యషువ మెస్సీయకు జన్మనిచ్చింది**

## ఈ క్రొత్త సంవత్సరము ఎవరిది? ఎవరు ప్రవేశపెట్టారు?

ఈ లోకాధికారి సాతాను. వాడు సర్వలోకమును మోసపుచ్చుచున్న మోసగాడు ప్రకటన 12:9. ఏర్పాటు చేయబడిన విశ్వాసులను సహితం మోసం చెయ్యగలుగుతున్నాడంటే ఆశ్చర్యపడనవసరం లేదు. వాడు నీతిపరిచారకుల వేషం ధరించి పాస్టర్లలాగ, రెవరెండ్‌ల్లాగ, అపోస్తలులుగా, ప్రవక్తలుగా, అబ్బో బైబిలు బోధకుల్లా బైబిల్ చేతపట్టి ప్రజల్ని మోసం చేసేస్తున్నాడు. వాడొక పెద్ద డూప్లికేట్ బోధకుడు. సంస్థలను నడిపిస్తున్న అధిపతి. కూలిబోధకులకు జీతాలిచ్చి సంస్థల్లో పోషిస్తున్న సంస్థానాధిపతి. ఈ డినామినేషన్ల అన్నింటికీ వాడే శిరస్సు. వీడు రెవరెండ్‌గాను, సూపర్‌వైజర్‌గాను అనేక సంఘాలను నాశనానికి నడిపిస్తున్న బైబిల్ బోధకుడు. వీడి బోధ అంతా బైబిల్‌కి వ్యతిరేకమే. బైబిల్ పట్టుకున్న తండోపతండ జనసమూహములను వాడి కుయుక్తి, కుట్ర ఆలోచనలతో దారితప్పించివేస్తున్నాడు. బైబిల్లో పరమతండ్రి యిచ్చిన క్యాలెండరు ఉంది. దానికి డూప్లికేట్ క్యాలెండర్ జనవరి, ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్, మే, జూన్, జూలై, ఆగష్టు, సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్, డిశెంబర్. ఈ డూప్లికేట్ క్యాలెండర్ ద్వారా అసలు క్యాలెండర్‌ని ప్రజలకు అందనివ్వకుండా చేసేస్తున్నాడు. దానికి బైబిల్ పట్టుకొని బోధలు చేస్తున్న ఈ దొంగ బోధకులంతా దాసోహం చేస్తున్నారు. జనవరి క్రొత్త సంవత్సరము అని గాని, సంవత్సరానికి మొదటి నెల జనవరి అని గాని బోధించే బోధకులందరూ సాతాను ఉచ్చులో ఉన్నవారే. చూడండి బైబిల్లో ఉన్న క్యాలెండర్. (www.hebcal.com)

## బైబిల్ క్యాలెండర్ - సాతాను క్యాలెండర్

| బైబిల్ నెలలు | దినములు | రిఫరెన్సు | సాతాను-క్యాలెండర్ |
|---|---|---|---|
| 1వనెల నీసాన్ | 30 దినములు | ఎస్తేరు 3:7 | మార్చి–ఏప్రిల్ |
| 2వనెల జీఫ్ | 29 దినములు | 1రాజులు 6:1 | ఏప్రిల్–మే |
| 3వనెల సీవాన్ | 30 దినములు | ఎస్తేరు 8:9 | మే–జూన్ |
| 4వనెల తమ్మూజ్ | 29 దినములు | జెకర్యా 8:19 | జూన్–జూలై |
| 5వనెల అవ్ | 30 దినములు | యిర్మీయా 52:12 | జూలై–ఆగష్టు |
| 6వనెల ఏలూల్ | 29 దినములు | నెహెమ్యా 6:15 | ఆగష్టు–సెప్టెంబర్ |
| 7వనెల ఏతనీమ్ | 30 దినములు | 1రాజులు 8:2 | సెప్టెంబర్–అక్టోబర్ |
| 8వనెల బూల్ | 29 దినములు | 1రాజులు 6:38 | అక్టోబర్–నవంబర్ |
| 9వనెల కిస్లేవ్ | 30 దినములు | జెకర్యా 7:1 | నవంబర్–డిశెంబర్ |
| 10వనెల టెబెత్ | 29 దినములు | ఎస్తేరు 2:16 | డిశెంబర్–జనవరి |
| 11వనెల శెబాట్ | 30 దినములు | జెకర్యా 1:7 | జనవరి–ఫిబ్రవరి |
| 12వనెల ఆదార్ | 29 దినములు | ఎస్తేరు 3:13 | ఫిబ్రవరి–మార్చి |

- నీ ఎలోహీం అయిన యావె యొక్క కన్నులు సంవత్సరాది (నీసాన్/అబీబ్1 నుండి) మొదలుకొని సంవత్సరాంతము (ఆదారు 29వరకు) ఎల్లప్పుడూ దానిమీద ఉండును..........................ద్వితీ 11:12
- సంవత్సరమును దయాకిరీటమును ధరింపజేసియున్నావు..........................................కీర్తనలు 65:11
- నెలలో ఈ నెల మీకు మొదటిది ఇది మీ సంవత్సరమునకు మొదటి నెల.......................నిర్గమ 12:2
- నీసాన్ మాసమున అనగా ప్రథమ మాసమున..........................................................ఎస్తేరు 3:7
- అబీబను నెలను ఆచరించి నీ ఎలోహీం అయిన యావెకు పస్కా పండుగ జరిగింపవలెను........ద్వితీ 16:1

ప్రియ సహోదరుడా, సహోదరీ!

లేఖనములపరంగా ప్రపంచానికి సూర్యుడు ఒక్కడే, చంద్రుడు ఒక్కడే, వాటివలననే సూచనలు, కాలములు, దినములు, వారములు, నెలలు, సంవత్సరములు లెక్కించబడుచున్నవి. ఆదికాండము 1:14-18. నెలపొడుపు(The beginning of the Months) ద్వారా నెల ఆరంభమగుచున్నది (సంఖ్యా 10:10, 28:11) సూర్యాస్తమయమునుండి సూర్యాస్తమయము వరకు ఒక దినము అంటే 24 గంటలు (ఆది 1:5+లేవీయ 23:32+నెహెమ్యా 13:19), వారమునకు ఏడు దినములు (ఆది 1:5,8,13,19,23,31+2:2) నెలకు 30, 29 దినములు. సంవత్సరమునకు 12 నెలలు, (1దిన 27:2,4,5,7,8,9,10,11,12,13,14,15) దినమునకు 24 గంటలు(యోహాను 11:9) ఇది బైబిలు చెపుతున్న నగ్న సత్యము. పాపం ఈ దొంగబోధకులు చాలా తేలికగా చెప్పేస్తున్నట్లు "జనవరి (అంటే సంవత్సరాది కాదు. సంవత్సరాది అంటే నీసాను/అబీబును, సంవత్సరాంతము అంటే ఆదారును సూచిస్తుంది. సాతానుగాడు సూపర్ డూప్లికేట్. వాడి బోధకులు చేసేది అంతా అదేపని. (2కొరింథీ 11:14).ఉదాహరణకి ఒక్క విషయం: 1రాజులు 12:32 ఇక్కడ సాతానుగాడి మిషనరీ సంస్థానాధిపతి రెండు ఆలయాలు కట్టించి కూలిబోధకులను ఏర్పరచి లేవీయులైన అసలు బోధకులు 7వనెల 15వ దినమున పర్ణశాలల పండుగ బైబిలు ప్రకారముగా ఆచరించుచున్నట్లుగా ఈ దొంగ మిషనరీ 8వ నెల 15వ దినమును ఆచరించుచున్నాడు. చూసారా! వీడి డూప్లికేట్ పండుగ తేదీ? అసలు పండుగ 7వనెల 15వ దినమయితే, వీడిది 8వనెల 15వ తేదీ. అలా దారితప్పించాడు ఆనాటి ఇశ్రాయేలీయులను. సంస్థలన్నీ ఇంతే. వీళ్ళ పండుగదినాలకు బైబిలు ఆధారాలు లేవు. ఉంటే చూపించమనండి. డిశెంబర్ 25న మెస్సీయ పుట్టలేదు. అది వీళ్ళ దొంగబోధ, శుక్రవారం మెస్సీయ చనిపోలేదు. ఆయన చనిపోయిన తేదీ, లేచిన తేదీ కూడా వీళ్ళకి తెలియదు.

పాఠకులైన మిమ్ములను ఒక ప్రశ్న అడగనివ్వండి. నేను మార్చి 17 శనివారం పుట్టాను. నా పుట్టినరోజు ప్రతీ సం॥రం శనివారమే వస్తుందా? మరి మెస్సీయ శుక్రవారం చనిపోయాడని అబద్దాలు బోధిస్తున్న ఈ అబద్దబోధకులందరికీ ఆయన మరణదినం ప్రతీ సం॥రం శుక్రవారమే ఎలా వస్తుందో కొంచెం వివరించి చెప్పమనండి. చదువుకున్న వారికి జ్ఞానం లేదా? చదువులేనివాడికి దీనిని వివరించి చెప్పలేడా? వేదాంత విద్యనభ్యసించిన రెవరెండ్లకి బుర్ర ఎక్కడుంది? మెస్సీయ పస్కా పశువుగా మొదటినెల అంటే నీసాన్ లేక అబీబ్ 14వ తేదీన చనిపోయాడు. అబీబ్ 14 ప్రతీ సం॥ము శుక్రవారమే వస్తుందా? తేదీ బైబిలు చెప్తుండగా సాతానుగాడి దొంగబోధయైన వారమునకు ప్రాముఖ్యత ఏమిటి? లోకమంతా మోసపోలేదా? గుడ్‌ఫ్రైడే-ఈస్టర్ సన్‌డే మోసం కాదా? బైబిలు పండుగలు తెలియవు గాని బైబిలు బోధకుడు, క్రొత్తనిబంధనకీ పాతనిబంధనకీ తేడా తెలియనివాడు పాస్టర్. సోదె చెప్పే సోదెగాళ్ళు సూపర్‌వైజర్లు అబద్దాలు, మాయ, మోసం చేసేవాళ్ళు సంస్థానాధిపతులు, అయ్యగార్లు, అమ్మగార్లు. నేను 20 సం॥రాల నుండి వెతుకుతున్నాను ఎవడైనా సత్యం చెప్పే బోధకుడు ఉన్నాడా అని? నాకు ఇంతవరకూ ఎవడూ కనబడలేదు. అడిగితే చెప్పరు నిజం చెప్పితే నమ్మరు. సాయంత్రం 6గం॥లనుండి మరుసటి సాయంత్రం 6 గం॥లకు ఒక రోజని బైబిలు చెప్తుంటే రాత్రి 12గం॥ల నుండి రోజట, ఈ అబద్దాలు నిజం తెలిసిన మేమెలా నమ్మాలి?ఎలా నమ్మగలం? వాక్యానికి ఏదీ కలపకూడదు, తీయకూడదు అని చెప్తున్నారే? ఆ పని చేసేది మీరే గదా! పాతకాలంలో కొంతమంది తిండిబోతు బోధకులు ప్రజల్ని పాపాలకు పురికొలిపేవారట. వాళ్ళు పాపం చేయడం వలన వీళ్ళకి మాంసం దొరికేదట. "నా జనులు పాపపరిహార బలి మాంసమును (యాజకులు) తిందురు జనులు మరి అధికముగా పాపము చేయవలెనని వారు కోరుదురు" హోషేయ 4:8 రిఫరెన్సు బైబిలులో చదవండి. ఈ వాక్యం మీ బైబిల్లో అలా లేదులెండి. బైబిలు సొసైటీ వారిలోకూడా సాతాను పనిచేస్తూ ట్రాన్స్‌లేషన్ రూపంలో అర్థాలు మార్చేస్తున్నారు. అదే విధంగా నేడు పాస్టర్లు ప్రజలను తప్పుదారికి మళ్ళించి దండుకోవడం అలవాటు చేసుకున్నారు. ఇలా ప్రజలు తప్పుదారిలో ఉంటే వాళ్ళకి కానుకలు, డబ్బు వస్తాయి కదా! క్రిస్మస్ పండుగ పేరున ఎంత దోచుకోవచ్చు? ఇలా అర్థంకాని రీతిలో బోధకులు ప్రజలను తప్పుడు సిద్ధాంతాల దారిలో ఉంచి వీళ్ళు భ్రష్టబోధలు చెయ్యడమే గాక విశ్వాసులను భ్రష్టులుగా చేస్తున్నారు. నిజం చెప్పవలసిన బోధకుడే అబద్దాలను బోధిస్తుంటే(కంచె చేను మేసేస్తుంటే) ఈ వ్యవస్థ ఎలా మారగలదు? పొట్టకూటికోసం అన్యాచారాలకు బానిసలై వాటిని ఆచరించడం వలన వాక్యమునకు ఏ విధమైన ప్రాముఖ్యత ఉండదు. వాక్యం నిరర్థకమైపోతుంది. మత్తయి 15:9 వ్యర్థారాధన చేస్తూ అబద్దాలతో జీవిస్తూ పరలోకం ఎలా వెళ్ళగలరు? గనుక క్రొత్త సం॥ము జనవరి 1 మనది కాదు. సాతాను గాడి డూప్లికేట్ సంవత్సరం. వాడి డూప్లికేట్ పండుగకు బైబిలు రిఫరెన్సులు వాడుకోకండి. అది కలిపి చెరపడం అవ్వుతుంది.

వాక్యానికి వ్యతిరేకంగా జరిగే స్థలాలన్నీ ఆయన సంఘాలు కావు. ఆయన నామంలో సాతానుగాడి సంఘాలు మాత్రమే. యెషయా 4:1లోని స్త్రీల వంటి సంఘాలు ఈ ఏడుగురు స్త్రీలు (వీళ్ళు కన్యకలు కారు. ఆఖరికి బుద్ధిలేని కన్యకలు కూడా కాదు) ఒక్క పురుషుడైన మెస్సీయను పట్టుకొని, ఆయన పేరు చెప్పుకుంటూ వాళ్ళ అన్నము వాళ్ళ వస్త్రాలు వాళ్ళే సంపాదించుకుంటూ బ్రతికేస్తున్నారు. ఈ స్త్రీలు నేటి సంఘాలకు సాదృశ్యంగా ఉన్నారు. పేరుకి క్రైస్తవ సంఘాలే అందులో ఆయన లేడు. ఆయన బోధలేదు, ఆయన అధికారం లేదు. ఆయన యాజకులు లేరు. ఆయన వాక్యంలేదు. అంతా డూప్లికేట్. యరోబాము దేవాలయమువలె (1రాజులు 12:25-33) ఈ మిషను సంఘాలు ఉన్నాయి. అన్నీ మిషనులోనే దొరికేస్తున్నాయి. అటాచడ్ బాత్‌రూమ్ వలె అటాచడ్ నరకం కూడా ఈ మిషనులన్నిటికీ అమర్చబడి ఉంది. ఇది ఎవరికి కనిపిస్తుంది? ఆయన ఉగ్రత దినమందు సంస్థానాధిపతులను, సంస్థలో పనిచేస్తున్న కూలిబోధకులను, సంస్థబోధల ద్వారా మోసపోయిన విశ్వాసులను అగ్నిగుండంలోకి త్రోసివేస్తాడు. అందుకే అబద్దాలనుండి బయటకు రండి. ఆరని అగ్నికి ఆహుతైపోకముందే సత్యాన్ని వెంబడించండి. బైబిల్లోని పండుగలను వెదకి వెంటాడండి. అబద్దబోధకుల బారి నుండి వెదలి రండి.

# మీరు పొందిన బాప్తీస్మం

## వాక్యానుసారమేనా?

మారు మనస్సు పొందిన తరువాతి మెట్టు బాప్తీస్మం. బాప్తీస్మము రక్షణలో ఒక భాగం (అ॥కార్య 2:40+ 1పేతురు 3:21) అయితే ఇక్కడ ఒక పెద్ద చిక్కుముడి ఉంది. బైబిలు ఏమి చెప్తుందో చూద్దాం. అ॥కార్య 4:12 ప్రకారం "ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని, ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను." అయితే అది ఏ నామము? తెలుగు బైబిల్లో యేసుక్రీస్తు అనీ, ఇంగ్లీష్‌బైబిల్లో జీసస్ క్రైస్ట్ అనీ, హిందీ బైబిల్లో ఈసామస్సీ అని ఉంది. ఇంతకీ ఆయన అసలు నామము ఏది? మీ పేరు ఏ భాషలోనూ మారనపుడు ఆయన పేరు ఎలా మారింది? ఎలా మారిపోతుంది? గనుక ఆయన అసలు నామం ఏమిటో తెల్సుకోవలసిన బాధ్యత మన మీద ఉంది. రక్షణ ఆయన నామంలోనే ఉన్నది. ఆయన నామం నీవు/మీరు ఎరుగకపోతే రక్షణ పోగొట్టుకున్నట్లే, ఆయన నామంలో బాప్తీస్మం పొందకపోతే రక్షించబడలేనట్లే లెక్క. యిర్మీయా 8:20లో వారివలె ఆఖరున ఏడవవలసివస్తుంది. రక్షింపబడకుండానే భ్రమపడ్డామని పశ్చాత్తాపపడినా ఉపయోగం ఉండదు. మీ డినామినేషన్లు, మిషను, మీ అనుకూల బోధకుల మాటలను ఒక ప్రక్కనబెట్టి అసలు బైబిలేమి చెప్తుందో పరిశీలించే మనసు మీకుంటే కొన్ని క్షణాలు నాతో ఆలోచించండి. నిజము మీకే అర్థం కాగలదు. మన బైబిలు **"ఆదిమ హెబ్రీ గ్రీకు భాషలలో నుండి భాషాంతరము చేయబడినది"** అని వ్రాయబడినది. హెబ్రీ గ్రీకు ఇంటర్‌లైనర్ బైబిలు పరిశీలిస్తే మనము ఉపయోగించే బైబిలు అనేకమైన తర్జుమా తప్పులతో నిండి ఉన్నట్లు, ముఖ్యంగా రక్షణ నామమైన ఆయన నామాన్ని తప్పుడు తర్జుమా చేసి దారిమళ్ళించినట్లు అర్థం అవుతుంది. ఉదాహరణకు:

| | **హెబ్రీ బైబిల్** | **తెలుగు బైబిల్** |
|---|---|---|
| 1. | యావె ఉన్నచోట | యెహోవ |
| 2. | ఎలోహీంఅని ఉన్న చోట | దేవుడు |
| 3. | సర్వాధికారి అనిఉన్నచోట | ప్రభువు |
| 4. | యషువ అని ఉన్నచోట | యేసు |
| 5. | మెస్సీయ అని ఉన్న చోట | క్రీస్తు |
| 6. | సమాజము అని ఉన్నచోట | సంఘము |
| 7. | మ్రాను అని ఉన్నచోట | సిలువ |

అని తప్పుడుగా మార్చినట్లు కనిపిస్తుంది. గనుక రక్షణ నామం మరుగునపడిపోయింది. హల్లెలూయ అంటే ఏమిటి అని అడిగితే ప్రకటన 19:2లో ప్రభువును స్తుతించుడి అని ఉంది. ఎవరీ ప్రభువు? యావె "య" అనే సంక్షిప్త నామం కలిగిన యావె. చూడండి:

The New King James Version Bibleలో కీర్తనలు 68:4 అక్కడ YAH అని ఉంది. YAH is the short form of YAHWEH

తెలుగు బైబిల్లో తప్పులు పట్టుకోవాలంటే క్రొత్తనిబంధనలో ప్రభువు అని వ్రాయబడినచోట యావె అని వ్రాయాలి. మనకు ప్రభువు/యావె ఒక్కడే ఉన్నాడు.(ఎఫెస్సీ 4:4-6) యావె తండ్రి, యషువ కుమారుడు అని బోధించు గుడ్డి బోధకుల్లారా, ఈ మర్మం మీరు ఎరుగక పొరబడ్డారు. మీ కళ్ళు తెరవబడలేదు. వాక్యం ద్వారా చూడండి. యెషయా 40:3వ వచనాన్ని ఉన్నది ఉన్నట్లుగా క్రొత్త నిబంధనలో తర్జుమా చేస్తే మత్తయి 3:3, మార్కు 1:3, లూకా 3:6, యోహాను 1:23 ఏ ప్రభువుకి యోహాను గారు మార్గం సరాళం చేస్తున్నాడు? యావెకి కాదని "అసెంబ్లీ ఆఫ్ యావె" అని పేరు పెట్టుకున్న ఎవరైనా చెప్పగలరా? యషువ అంటే యావె రక్షణ అని అర్థం. యావె యొక్క రక్షణ అనడం సాతాను బోధ. It's not YAH's salvation. It is YAHWEH Salvation. Yahshua means Yahweh the savior. యషువ అంటే యావె కుమారుడు అని బోధించడం దయ్యపు బోధ, గుడ్డివాని బోధ. బాప్తీస్మమిచ్చే యోహాను యావెకి మార్గం సరాళం చేస్తున్నాడు. యావె=యషువ. అందుకే యషువ మెస్సీయ నామమున బాప్తీస్మం పొంది రక్షణ పొందమని పేతురు హెచ్చరిస్తున్నాడు. అ॥కార్య 2:38-41, నేను ఆదిమ హెబ్రీ గ్రీకు బైబిలు ఆధారంగా వ్రాస్తున్నాను. ఒరిజినల్ బైబిలు నా దగ్గర ఉంది. దాని ఇంగ్లీష్ ట్రాన్స్‌లేషన్ బైబిలు కూడా నా దగ్గర ఉంది. రండి చూపిస్తాను. మీకు కావలిస్తే ఫొటోస్టాట్ కాపీలు తీసుకుని వెళ్ళండి. హెబ్రీ, గ్రీకు మేధావులు, చదవగలవారు ఉంటే రండి సత్యమేమిటో గ్రహించండి. ఆయన నామం అన్ని భాషలలోనూ "యషువ మెస్సీయ" యే భాష భాషకి దేశ దేశానికి ఆయన నామం మార్చే ఊసరవిల్లి కాదు. ఊసరవిల్లి లాంటి తర్జుమాదారుల రంగులు బయలుపడినందుకు సంతోషించి సత్యాన్ని గ్రహించి ఆయన రక్షణ నామంలో (యషువ మెస్సీయ) బాప్తీస్మం పొందండి.

నేను యేసు నామంలో బాప్తీస్మం పొందేసాను, త్రిత్వం నమ్మేవారి మీద నేను చాలా కరెక్టు అని భ్రమపడకండి. యషువ మెస్సీయ నామం సత్యమని ఋజువయ్యాక యేసునామంలో పొందడం తప్పే. అది చెల్లని బాప్తీస్మం. క్షమింపబడని పాపంలో ఉన్నట్లే లెక్క. యోహాను 15:22, హెబ్రీ 10:26,27.

నేను తండ్రి కుమార పరిశుద్ధాత్మలో ముంచుడు బాప్తీస్మం పొందాను చిలకరింపు వారి మీద నేను చాలా కరెక్టు, ఎందుకంటే యేసుక్రీస్తు 30వ సం॥లో బాప్తీస్మమిచ్చే యోహాను దగ్గర యోర్దాను నదిలో పొందాడు. నపుంసకుడు పెద్దవాడైనప్పుడే పొందాడు. ఆఖరికి సౌలుగారు దమస్కు రోడ్డులో పడిపోయాక అననీయ ద్వారా ముంచుడు బాప్తీస్మమే పొందాడు. గనుక నా బాప్తీస్మమే కరెక్ట్ అని భ్రమపడుతున్నవేమో? మోసంగా ముంచుడు బాప్తీస్మాలు ఇచ్చే మోసగాళ్ళు ఎంతో మంది ఉన్నారు. నీవు పొందిన దానిలో నామంలేదు. గనుక అది చెల్లదు ఆది అపోస్తులులెవరూ తండ్రి కుమార పరిశుద్ధాత్మలో ముంచి బాప్తీస్మం యివ్వలేదు. బైబిల్లో అలా యిచ్చినట్లు ఒక్క రిఫరెన్సు కూడా లేదు ఉంటే చూపించండి మత్తయి 28:19 అంటారా? "నామములోనికి" అని ఉంది జాగ్రత్తగా చదవండి తండ్రి కుమార పరిశుద్ధాత్మ యొక్క నామం ఏది? గనుక బిరుదుల్లో బాప్తీస్మం చెల్లదు. అందుకే అందరూ యషువ మెస్సీయ నామంలో బాప్తీస్మములు పొందారు. చూడండి. చదవండి.

1. అ॥కార్య 2:38,41.......................... 3000 ప్రజలు పొందారు.
2. అ॥కార్య 8:16.............................. సమరయులు పొందారు
3. అ॥కార్య 10:48.............................అన్యజనులు పొందారు
4. అ॥కార్య 19:5...............................యోహాను శిష్యులు పొందారు
5. అ॥కార్య 22:16.............................సౌలు పొందాడు (9:18)
6. రోమా 6:3.....................................రోమీయులు పొందారు
7. గలతీ 3:27.................................. గలతీయులు పొందారు
8. అ॥కార్య 8:12...............................పురుషులు/స్త్రీలు పొందారు
9. అ॥కార్య 8:13.............................. సీమోను పొందాడు
10. అ॥కార్య 8:38,39.......................... నపుంసకుడు పొందాడు
11. అ॥కార్య 10:47,48......................... కొర్నేలి యింటివారు పొందారు
12. అ॥కార్య 16:14,15.........................లూదియ పొందింది
13. అ॥కార్య 16:30-33.........................జైలు అధికారి పొందాడు
14. 1కొరింథీ 1:15..............................క్రిస్ప పొందాడు
15. అ॥కార్య 18:8...............................అనేకులైన కొరింథీయులు పొందారు
16. 1కొరింథీ 1:15..............................గాయి పొందాడు
17. అ॥కార్య 18:24-26,28..................... అపొల్లో పొందాడు
18. 1కొరింథీ 1:16..............................స్తెఫను ఇంటివారు పొందారు

మొదటి శతాబ్దంలోని వారంతా ఆది అపోస్తులుల ద్వారా, వారి శిష్యుల ద్వారా యషువ మెస్సీయ నామమనే బాప్తీస్మములు పొందినట్లు హెబ్రీ, గ్రీకు బైబిలు ఋజువుపరుస్తుంది. కాదనే శక్తి ఎవరికైనా ఉన్నదా? ఉంటే వచ్చి చూపించండి. వాళ్ళంతా నీళ్ళలోకి దిగి సమాధిచేయబడినట్లుగా మునిగి బాప్తీస్మము పొందారని ఈ క్రింది వాక్యాలు ఋజువుచేయుచున్నవి. మత్తయి 3:6,16, మార్కు 1:8, లూకా 7:29, యోహాను 3:23, 4:1,2, అ॥కార్య 8:38,39 అంతే గాని చిప్పలో నీళ్ళు పోసుకుని చిలకరించలేదు. నీళ్ళలో అని బైబిలు చెప్తుంటే నీళ్ళతో అని సాతాను చేర్చింది. ఈ ఫుట్‌నోట్స్ చదవండి.మత్తయి 3:11,మార్కు 1:8, యోహాను 1:31,33 చూసారా నీళ్ళలో అనే దానికి కౌంటర్ నీళ్ళతో అంటే ఎలాగైనా ఫరవాలేదు మునిగినా ఫరవాలేదు చిలకరించుకున్నా ఫరవాలేదు అని మోసగించడానికి. చదువుకున్నవాడూ, చదువులేనివాడూ యోచన లేకుండానే జీవిస్తున్న రోజులివి. యిర్మీయాగారు చదువుకున్న వాళ్ళదగ్గరకెళ్ళి సువార్త చెప్పుదామనుకున్నాడట. చదువుకున్నవాళ్ళైతే కనీసం అర్థం చేసుకుంటారని, కాని ఆయన ఈ చదువుకున్న వారి గూర్చి ఏమి చెప్పాడో మీరే చదివి నాకు చెప్పండి. యిర్మీయా 5:4-6, ఎవరికీ బుర్రలేదు. బ్రెయిన్‌లెస్, ఎడ్యుకేటెడ్ బ్రూట్స్, అని అనుకుని నిరాశ చెందాడు. గనుక సహోదర సహోదరీల్లారా? జ్ఞానం కలిగి ఉండండి. సమస్తమూ పరిశీలించి మేలైన దానిని చేపట్టండి. మార్గాలలో నిలిచి మేలైన మార్గమేదో కనుగొని దానిలో పయనించండి. సంఘాలు, బోధకులు పరలోకం తీసుకువెళ్ళరు. వాక్యం తీసుకు వెళ్తుంది. గనుక వాక్యం కోసం ప్రయాసపడండి. యావె వాక్యం నిరాకరించిన వారికి జ్ఞానం ఉండదని బైబిలు చెప్తుంది (యిర్మీయా 8:9)

ఇంతకీ మీరు పొందిన బాప్తీస్మం ఏమిటో చెక్ చేసుకోండి సరియైనది కాకపోతే నేడైనా యషువ మెస్సీయ నామంలో బాప్తీస్మం పొంది మి పాపములను కడిగివేసుకోండి. మ్రానుమీద దొంగలా బాప్తీస్మం లేకుండానే పరలోకం వెళ్ళిపోగలమని భ్రమపడకండి. పెండ్లి వస్త్రం లేకుండానే విందులో కూర్చున్నా, పెండ్లి వారితో కలిసి నడిచినా బయటికి త్రోసివేయబడతావు జాగ్రత్త. గోధుమ గింజల మధ్య గురుగువైతే కోతకాలం నిన్ను నిర్ణయించి నరకానికి పంపించగలదు. గనుక చనిపోయిన వానిని పంపి రక్షించమని ఏడుస్తున్న ధనవంతుని వలె ఏడవక నీ ముందున్న "యషువ మెస్సీయ నామంలో బాప్తీస్మం" గూర్చి ఆలోచించు అదే నీ రక్షణకు టిక్కెట్, నీ పాపాలను కడిగే బాప్తీస్మం.

అ॥కార్య 4:12 ప్రకారం ఎవని వలన రక్షణ కలుగదు, ఈ నామము (యషువ మెస్సీయ) వలననే రక్షణ పొందవలెను. సోదరా! సోదరీ, మీ బోధకులే ఈ నామంలో బాప్తీస్మం పొందలేదు, మీ బోధకులకే ఈ నామం తెలియదు. మీ బోధకులే ఈ నామమునకు వ్యతిరేకులు. వాళ్ళు యిచ్చిన బాప్తీస్మం మిమ్ములను ఎలా పరలోకం తీసుకెళ్ళగలదు? నేడైనా ఆలోచించండి. "యషువ మెస్సీయ" బాప్తీస్మం విషయంలో మీ కన్నులను తెరువజేయును గాక. షలోం.

# నీతిగలవారికే శ్రమలెందుకు?

ఈ లోకంలో ఎంతోమంది నీతిగలవారు చాలా శ్రమలు, బాధలు పడుతూ ఉంటారు. అయితే వాళ్ళు శ్రమలు బాధలు పడుతున్నప్పుడు వారు నమ్ముకున్న ఎలోహీం ఏంచేస్తున్నాడు? ఎందుకు వారిని శ్రమలు పడనిస్తున్నాడు? అనేది చాలామంది అడిగే ప్రశ్న

- నీతి నిమిత్తము హింసింపబడువారు ధన్యులు, పరలోకరాజ్యము వారిది. మత్తయి 5:10 అటులనే 11,12 వచనాలు కూడా చదవండి.
- లూకా 6:20-23లో తన శిష్యులు పడబోవు బాధలను గూర్చి మెస్సీయ చెప్పాడు.
- నీతిమంతులు ఈ లోక సంబంధులు కారు గనుకనే లోకం వారిని ద్వేషించేది. యోహాను 15:18,19
- అనేక శ్రమలను అనుభవించి మనము ఎలోహీం రాజ్యములో ప్రవేశింపవలెననియు వారిని హెచ్చరించిరి. అ॥కార్య 14:22
- మెస్సీయ యషువనందు సద్భక్తితో బ్రతుకనుద్దేశించు వారందరు హింసపొందుదురు. 2తిమోతి 2:12
- వీరు మహా శ్రమలనుండి వచ్చినవారు. ప్రకటన 7:14
- కొందరైతే మరి శ్రేష్ఠమైన పునరుత్థానము పొందగోరి విడుదల పొందనొల్లక యాతన పెట్టబడిరి. మరికొందరు తిరస్కారములను కొరడాదెబ్బలను, మరి బంధకములను ఖైదును అనుభవించిరి రాళ్ళతో కొట్టబడిరి, రంపములతో కోయబడిరి, శోధింపబడిరి, ఖడ్గముతో చంపబడిరి, గొఱ్ఱె చర్మములను మేక చర్మములను వేసికొని దరిద్రులైయుండి శ్రమపడి హింస పొందుచు, అడవులలోను, కొండలమీదను, గుహలలోను సొరంగములలోను తిరుగులాడుచు సంచరించిరి. అట్టివారికి ఈ లోకము యోగ్యమైనది కాదు. హెబ్రీ 11:35-38
- లాజరు అను ఒక దరిద్రుడుండెను లూకా 16:20
- హేబెలు నరకబడ్డాడు, ప్రవక్తలు చంపబడ్డారు. ఖైదు అనుభవించారు.
- నీతిగలవారు మిక్కిలి అల్పులై ఆకలి, దప్పిక, పరదేశులై దిగంబరులై రోగులై చెరసాలలోను ఉంటారని

మత్తయి 25:35-46 వ్రాయబడివుంది. సౌలు అనేకసార్లు బంధకాలలో వదిలివేయబడ్డాడు. అ॥కార్య 24:27, 25:9

- శ్రమలు అనుభవించిన గలతీయులు లూకా 13:2
- గోపురం పడి చనిపోయిన నీతిగలవారు లూకా 13:4
- ఖడ్గంతో నరకబడిన బాప్తీస్మమిచ్చిన యోహాను
- రాళ్ళతో కొట్టబడిన స్తెఫను
- అందమైన భార్యను కలిగి దావీదుచే చంపబడిన ఊరియా
- యెజెబేలు ద్వారా చంపబడిన నాబోతు
- నశించిపోతున్న నీతిమంతులు యెషయా 57:1
- ఆకలితో అలమటిస్తున్న నీతిగలవారు ప్రసంగి 9:11
- నీతిననుసరించి నశిస్తున్న నీతిమంతులు ప్రసంగి 7:15
- తేలికగా మరవబడుచున్న నీతిమంతులు ప్రసంగి 8:10
- బహుమానం పొందని నీతిమంతుడు ఎస్తేరు 6:3
- తృణీకరించబడిన నీతిమంతుడు ప్రసంగి 9:15,16
- మేలు చేసి కీడు అనుభవించే నీతిమంతులు కీర్తనలు 38:20
- దుర్మార్గుల ద్వారా ఏలబడే నీతిమంతులు హబక్కూకు 1:4
- తక్కువ స్థానంలో ఉన్న నీతిమంతులు ప్రసంగి 10:6

ఇలా చూసుకుంటూ వెళ్ళితే హింస, బాధ, అన్నీ నీతిననుసరించేవారికే కాదు. నీతిహీనులకీ ఉన్నాయి, నీతిమంతులకీ ఉన్నాయి. ఇద్దరికీ సమానంగానే జరుగుతున్నాయని ఈ క్రింది వాక్యాలు చెప్తున్నాయి.

ప్రసంగి 9:27, యెషయా 24:1-4 అయితే ఒకటి మాత్రం నిజం మరణం వారి స్థానాలను మార్చుతుంది. ధనవంతుడు-లాజరు బ్రతుకులను పరిశీలిస్తే తెలుస్తుంది. అటులనే పశ్చాత్తాపపడిన దొంగ బ్రతుకుకీ-పశ్చాత్తాపపడని దొంగ బ్రతుకుకీ తేడా ఉంది. ఏది ఏమైనా ఈ లోకంలో నరకం అనుభవిస్తేనే పరలోకంలో సుఖం ఉంటుంది. అన్ని రకాల శోధనలు, శ్రమలు, బాధలు, హింసలు, అనుభవించాల్సిందే. మోషే పెద్దవాడైనప్పుడు విశ్వాసమునుబట్టి ఐగుప్తు ధనముకంటె మెస్సీయ విషయమైన నింద గొప్ప భాగ్యమని యెంచుకొని అల్పకాల పాపభోగము అనుభవించుటకంటె ఎలోహీం ప్రజలతో శ్రమ అనుభవించుట మేలని యోచించి, ఫరో కుమార్తె యొక్క కుమారుడని అనిపించుకొనుటకు ఒప్పుకొనలేదు. హెబ్రీ 11:24-26.

నీతి నిమిత్తము హింసిపబడువారందరు ధన్యులు పరలోక రాజ్యము వారిది. మత్తయి 5:10
నీతిగలవారికే శ్రమలెందుకో తెలుసా? పరలోకరాజ్యం పొందేందుకు.

# "ఆదివారం ఆరాధన" ఎలా వచ్చింది?

క్రైస్తవ బోధకులు చెప్పే ఘోరమైన అబద్ధములు ఏమంటే, ఆదివారం పునరుత్థాన దినమని, ఆదివారం ప్రభురాత్రి భోజనమని, ఆదివారం చందా పోగుచేసారని చెపుతున్నారు. అయితే ఈ మాటలన్నీ పచ్చి అబద్ధములని వాక్యం చెబుతుంది. క్రొత్త నిబంధనలో ఆదివారం అనే మాట 8సార్లు వ్రాయబడినది. అదే ఇంగ్లీష్‌లో అయితే (The First Day of the Week) "వారములోని మొదటి దినము" అని వ్రాయబడివుంది.

**1. మత్తయి 28:1, 2. మార్కు 16:2, 3. మార్కు 16:9, 4. లూకా 24:1, 5. యోహాను 20:1, 6. యోహాను 20:19, 7. అ॥కార్య 20:7, 8. 1కొరింథీ 16:2**

ఈ రిఫరెన్సులు ఆదివారము ఆరాధనని చేయమని చెప్పడం లేదు. లేదా చేసినట్లుగా ఒప్పుకోవడమూ లేదు లేదా వారములో మొదటిదినమైన ఆదివారం పరిశుద్ధ దినమనీ చెప్పడం లేదు. బైబిలు నుండి చూద్దామా?

**1. మత్తయి 28:1: విశ్రాంతి దినము గడిచిన పిదప ఆదివారం ప్రాత:కాలమున మగ్దలా మరియమ్మ వేరొక మరియమ్మ సమాధిని చూడవచ్చిరి.**

మీరు నిజంగా బైబిలునే ప్రేమించి మెస్సీయనే నమ్మితే మెస్సీయ పస్కా పశువుగా (సంఖ్యా 28:16+1కొరింథీ 5:7) నీసాను అను బైబిలు మొదటి నెల 14వ తేదీన మరణించాడు. యోనా గారి ప్రవచనం ప్రకారం ఆయన "మూడు రాత్రుళ్ళు మూడు పగళ్ళు" (మత్తయి 12:39,40+యోనా 1:17) భూగర్భంలో ఉండి నీసాను 17వ తేదీన పునరుత్థానుడు అయ్యాడని నమ్మవలసి ఉంది. అంటే 72 గంటలు ఆయన సమాధిలో ఉన్నాడు అయితే పైవాక్యం వారు సమాధి వద్దకు వెళ్ళినట్లు చెపుతుంది. మత్తయి 26:32లో ఐనను నేను ఉత్థానమైన పిదప మీ కంటె ముందు గలలీయ సీమకు వెళ్ళెదను." అని పలికెను గనుక ఆయన సమాధియొద్దలేడు.

**2. మార్కు 16:2 ఆదివారం వేకువజామున బయలుదేరి సూర్యోదయ సమయమునకు సమాధిని చేరిరి.**

యషువ మెస్సీయ నీసాను 17న లేచాడు. కాని వారు నీసాను 18 ఆదివారమున సమాధి దగ్గరకు వెళ్ళారు. సమాధి మీద రాయి అదే విధముగా ఉండునని వారు తలంచారు. అక్కడ ఉన్న యావె దూత/తెల్లని వస్త్రము ధరించిన ఒక యువకుని చూచిరి అతడు వారితో **"మీరు భయపడకుడు. మ్రాను వేయబడిన యషువను మీరు వెదకుచున్నారు. ఆయన పునరుత్థానుడయ్యెను. ఇక్కడలేడు. వచ్చి ఆయనను ఉంచిన స్థలమును చూడుడు. మీరు వెళ్ళి పేతురునకు, తక్కిన శిష్యులకు ఆయన మీకంటె ముందు గలలీయకు వెళ్ళుచున్నాడు. తాను చెప్పినట్లు మీరు ఆయనను అచ్చట చూచెదరు అని చెప్పుడు మార్కు 16:6,7** ఇక్కడ యావె దూత యషువచెప్పిన మాటను గుర్తు చేస్తూ అట్లా చెప్పింది. యషువ ఏమి చెప్పాడో చూద్దామా? మార్కు 14:28 కాని నేను సజీవునిగా లేపబడిన పిదప మీకంటె ముందు గలలీయ సీమకు వెళ్ళెదను అని పలికెను. గనుక వారు సమాధినొద్ద ఆయనను చూడలేదు. లేక ఆదివారం సమాధినొద్ద ఆరాధనకు వారు రాలేదు. ఆదివారం పునరుత్థానదినం కాదు.

**3. మార్కు 16:9: ఆదివారము ప్రాత:కాలమున పునరుత్థానుడైన యషువ ముందు తాను ఏడు దయ్యములను వెళ్ళగొట్టిన మగ్దలా మరియమ్మకు మొదటి దర్శనమిచ్చెను.**

కంగారు పడకండి సహోదర సహోదరీల్లారా! మార్కు సువార్త 16వ అధ్యాయం 1 నుండి 8 వచనాలు మాత్రమే అసలు ప్రతులలో ఉన్నాయి. 9 నుండి 20 వరకూ కలిపినట్టు ఈ క్రింది బైబిళ్ళు ఋజువు చేస్తున్నాయి. కేవలం ఆదివారం పునరుత్థానము అని నమ్మించడానికి సాతాను వాడుకున్న చిక్కుముడి మాత్రమే. చూడండి ఈ బైబిళ్ళు

1. థామ్సన్ చైన్ రిఫరెన్స్ బైబిలు, 2. గుడ్ న్యూస్ బైబిలు, 3. గుడ్ న్యూస్ ఫర్ మోడరన్ మేన్ 4. ది ఫేమిలి డివోషనల్ స్టడీ బైబిల్ 5. హెూలీ బైబిల్ ఈజీ టు రీడ్ వెర్షన్ 6. న్యూ ఇంటర్‌నేషనల్ వెర్షన్ 7. స్కోఫీల్డ్ బైబిల్ ఇంకా చాలా తర్జుమాల్లో చూస్తే ప్రాచీన నమ్మకమైన వ్రాతలలో/ప్రతులలో చూస్తే మార్కు 16:9-20 లేవని వ్రాసి ఉంది. మగ్దలా మరియమ్మ గారికి కనబడలేదు. అ॥కార్య 10:40,41 చదివితే ఎవరికి మొదట కనబడ్డాడో మీకే తెలుస్తుంది. చదివి మీరే నాకు చెప్పండి.

**4. లూకా 24:1: ఆదివారం వేకువజామున ఆ స్త్రీలు తాము సిద్ధపరచిన సుగంధ ద్రవ్యమును తీసుకొని సమాధి వద్దకు వచ్చిరి.**

మత్తయి 28:1, మార్కు 16:2 లాంటి వాక్యమే ఇది కూడా యావె దూతల జవాబు చూడండి. వారు భయపడి తలలు వంచి సాగిలపడగా ఆ పురుషులు వారితో "మీరు సజీవుడైన వానిని మృతులలో ఏల వెదకుచున్నారు? ఆయన ఇక్కడలేడు, లేచియున్నాడు. మనుష్యకుమారుడు పాపుల చేతికి అప్పగింపబడి, మ్రానువేయబడి, మూడవ దినమున సజీవుడైన లేవవలయునని మీతో చెప్పెను గదా! ఆయన గలలియలో ఉన్నప్పుడు మీతో చెప్పిన మాటలు స్మరింపుడు" లూకా 24:5-7. మెస్సీయ ఎన్నో మాటలు చెప్పినా ప్రజలకి అర్ధం కాలేదు. అవి వారికి మరుగుచేయబడినవి. లూకా 18:32-34. ఆయన తన శిష్యులకు గాని లేక తనను నమ్మిన వారికి గాని సమాధుల దొడ్డి దగ్గరకు రండి అక్కడ నేను మీకు కనిపిస్తాను అని చెప్పలేదు లేదా నేను చనిపోయి లెగిసిన దగ్గరనుండి సబ్బాతును విస్మరించి ఆదివారం ఆరాధన చెయ్యండి అని ఆజ్ఞాపించలేదు. ఉంటే రిఫరెన్స్ చూపించండి.

**5. యోహాను 20:1: ఆదివారము తెల తెల్లవారకముందే మగ్ధలా మరియమ్మ సమాధియొద్దకు వెళ్ళి, సమాధి మీద రాయి తీసివేయబడి ఉండుటను చూచెను.**

మత్తయిగారు వ్రాసింది. మార్కు గారు వ్రాసింది. లూకా గారు వ్రాసిందీ అన్నీ జాగ్రత్తగా పరిశీలించి చదివి ఎడిటింగ్ చేస్తే విషయం మనకి తేటతెల్లంగా అర్ధం కాగలదు. ఈ వచనాలన్నీ వారు సమాధి దగ్గరకు రావడం, అక్కడ యావె దూతలు/పురుషులు కనబడటం మాట్లాడటం మొ॥నవే కనిపిస్తున్నవి గాని ఆదివారం ఆరాధనకి కూడుకున్నట్లు గాని, పాటలు పాడినట్లు గాని, దొంగబోధకులు ప్రసంగాలు చేసినట్లు గాని, చందాలు ఎత్తినట్లు గాని లేదే? మరి ఎందుకీ ఆదివారం అనగానే అపవాది బోధకులకు, అంధులైన విశ్వాసులకు అంత ఆనందం??

**6. యోహాను 20:19 : ఆదివారం సాయం సమయం యూదుల భయముచే శిష్యులు ఒకచోట తలుపులు మూసుకొని ఉండిరి. యషువ వచ్చి వారి మధ్య నిలబడి, "మీకు శాంతి కలుగును గాక!" (షలోం=శాంతి కలుగును గాక) అనెను.**

ఇదీ ఆదివారం ఆరాధనని ప్రోత్సహించడంలేదు. సాయంకాలసమయములో యూదులకు భయపడి వారు తలుపులు మూసుకున్నారని ఉందేగాని ప్రార్ధన చేసుకుంటున్నారని గాని, పాటలు పాడుతున్నట్లు గాని, పెద్ద అయ్యగారు ప్రసంగం చేస్తున్నట్లుగా గాని లేదే? అయ్యో! ఇంత గ్రుడ్డితనమా ఈ క్రైస్తవులకు? ఈ గుడ్డితనం ఎవరిది? వాళ్ళ తండ్రి అయిన సాతానుదే గదా? 2కొరింథీ 4:4?

**7. అ॥కార్య 20:7 ఆదివారం మేము భుజించుటకు ఒక చోట చేరితిమి. మరునాడు తాను వారిని వదలి వెళ్ళవలసియున్నందున సౌలు నడిజాము వరకు ప్రజలతో మాట్లాడుచునే ఉండెను.**

ఇక్కడేమి ఉంది? ప్రభురాత్రి భోజనమని/బల్ల ఆరాధన అని/ప్రభువు బల్ల అని గుడ్డి బోధకుడు వచ్చి కళ్ళు ఉన్న విశ్వాసికి చెపితే సరిపోతుందా?

సౌలుగారు రెండవ మిషనరీ ప్రయాణంలో త్రోయ పట్టణం వచ్చి సహోదరులతో భోజనం చేస్తున్నాడని బైబిలు చెప్తుంటే సాతానుడు అది ప్రభురాత్రిభోజనం అంటున్నాడు. చదువు లేకపోవడం ఒక శాపం అయితే (2పేతురు 3:16) చదువుకొని గ్రహించకపోవడం మరో శాపం (యిర్మీయా 5:5, 8:8) అందుకే "చదువుకున్న వాని కన్నా చాకలి మెరుగు" అన్నారు. ఇంగిలిఫీసు చదివే పెద్ద అయ్యగార్లుకి 16 ఇంగ్లీష్ బైబిల్లో అ॥కార్య 20:7 శనివారం సాయంకాలం అని ఉంది అని చూపించినా వారి అబద్దపు బోధను వీడలేక పోవుచున్నారు. వారి మూర్ఖత్వమే వారికి ఆనందం, ఆదివారం అని ఉంది గదా చాలు అంటున్నారు. సౌలుగారికి అది వీడ్కోలు మీటింగ్ అని ఆత్మజ్ఞానం ఉన్నవారికి అర్ధం అవుతుంది. పరిశుద్ధాత్మ అంటూ ఎగిరిగంతులు వేస్తున్న పెంతెకోస్తు, ది పెంతెకోస్తు వాళ్ళకి అర్ధం కావడంలేదంటే నిజంగా వాళ్ళు ఆత్మ పొందితే గదా! ఆత్మతో వ్రాయబడిన వాక్యం అర్ధం అవ్వడానికి? ఈ వాక్యం ఇంగ్లీష్ బైబిళ్ళలో చదవండి.

**8. 1కొరింథీ 16:1-4 ఇక యావె ప్రజలకు సాయపడు విషయము: గలతీయులోని మెస్సీయ సమాజములను నేను చేయవలెనని చెప్పితినే మీరు అది చేయవలెను.వారములో మొదటి రోజున ప్రతి వ్యక్తియు తాను సంపాదించిన దానికి అణుగుణముగా కొంత ధనమును ప్రక్కను పెట్టి దాచి ఉంచవలెను. అటులైనచో నేను వచ్చినప్పుడు డబ్బు ప్రోగుచేయవలసిన అవసరము ఉండదు. నేను వచ్చిన పిదప మీ ఆమోదమును పొందిన వ్యక్తులను పరిచయ పత్రముతో మీ దానములను ఇచ్చి యెరూషలేమునకు పంపుదును. నేనును పోవుట మంచిదనిపించినచో వారు నా వెంట వత్తురు.** ఇంత విపులంగా వ్రాయబడినా అర్ధంకానట్లు ఆదివారం చందా అని ఏడుస్తున్నారంటే వీళ్ళని ఏమనాలి? యెరూషలేములో కరవు వచ్చింది, వాళ్ళ కోసం డబ్బు ప్రోగుచేసి పంపడం కోసం సౌలుగారు పై వాక్యాలు వ్రాసారు. ఆ కరవులో ఉన్న సహోదరులకోసం మాసిదోనియ, అకయ, గలతీవారు, ఇంకనూ ఎన్నో సమాజముల వారు డబ్బు పంపించారు. అ॥కార్య 11:27-30, రోమా 15:26, 1కొరింథీ 16:1-6, 2కొరింథీ 8,9 అధ్యాయములు చదవండి. రోమన్ కథోలిక్కులే మోసగాళ్ళు అనే ప్రొటస్టంట్లు కనీసం "క్యాథలిక్ అనువాదము" వ్రాసినంత విపులంగా కూడా బైబిలును వ్రాయక, అర్ధాలను మరుగు చేసి ప్రజల్ని అగ్నిగుండానికి పంపిస్తున్నారు. **నేను వ్రాసిన ఈ బైబిలు వాక్యాలన్నీ క్యాథలిక్ అనువాదము నుండే వ్రాసాను** డినామినేషన్ బేధాలలో బంధించి సత్యాన్ని నమ్మకుండా చేస్తున్న వారంతా సాతాను సంబంధులే. మూర్ఖాభిమానం, దురభిమానం, అహంకారం, గర్వం మోనార్కిజం సత్యసంబంధులకు తగవు. సత్య పరిశీలకులు అందరూ చెప్పేది వినాలి. యిర్మీయా 18:18 జ్ఞాని యోచన లేకుండా ఉండదు. ఆత్మ కలిగిన వారు సత్యాన్ని పసిగట్టకమానరు. 1కొరింథీ 2:15 గనుక పసిగట్టండి.

**ఆదివారపు అబద్ధబోధకులు వాదానికి చూపించే మరికొన్ని వచనాలు చూద్దాం:**

**1. అ॥కార్య 2:1 పెంతెకోస్తు పండుగ దినము వచ్చినప్పుడు, వారందరూ ఒకచోట కూడియుండిరి.**

ఈ వాక్యం తీసుకొని పెంతెకోస్తు పండుగ ఆదివారమే వస్తుంది. అదే రోజు అది సంఘం స్థాపించబడింది, అదే రోజు పరిశుద్ధాత్మ వచ్చింది గనుక ఆదివారమే అంటారు. పాతనిబంధన కాలంలో కూడా పెంతెకోస్తు వారములో మొదటి దినముననే వచ్చేది. అది వార్షిక మహావిశ్రాంతిదినమని లేవీ 23లో చెప్పబడింది. ఇక సంఘం స్థాపించబడింది ఆ రోజు కాదు. ఒక వ్యక్తి బాప్తీస్మమిచ్చే యోహాను దగ్గర బాప్తీస్మం పొందిన దగ్గరనుండి సంఘం స్థాపించబడినట్లే లెక్క. 120 మంది మేడగదిలో ప్రార్ధన చేస్తున్నారు 3000మంది పేతురు ప్రసంగం ద్వారా మారి, బాప్తీస్మం పొంది 120 మందితో చేర్చబడ్డారు.అంతేగాని అదే రోజు సంఘం స్థాపించబడలేదు. ఇక పరిశుద్ధాత్మ అంతకు ముందు లేదా? యోహాను 20:22లో యషువ ఊది పరిశుద్ధాత్మను పొందుడి అని చెప్పాడు. కొలతగల ఆత్మ అన్నట్లుసంచకరువుగా యిచ్చిన ఆత్మ ఎఫెసీ 1:14 పరిపూర్ణముగా యివ్వబడిన ఆత్మ ఉంది, గనుక "ఒంక దొరికితే డొంక పట్టుకుని మాట్లాడే" ప్రసంగాలు చెయ్యకూడదు. పరిశుద్ధాత్మను నీవు ఎప్పుడు పొందుకున్నావో ఆ తేదీ చెప్పగలవా? పరిశుద్ధాత్మను ఆదివారమే (పెంతెకోస్తు రోజునే) పొందుతావా? పరిశుద్ధాత్మ ఆరోజునే దిగుతుందా? మిగతా రోజుల్లో దిగదా? అ॥కార్య 10:44? ఎందుకా డొంక తిరుగుడు మాటలు? ఈ సం॥ము పెంతెకోస్తు పండుగ ఎప్పుడొచ్చిందో నీవు చెప్పగలవా? ఏమిటి పెంతెకోస్తు రోజుకు ఉన్న గొప్పతనం? నీవనుకునే ఆదివారమా? లేక ఆత్మశక్తి నింపుదలా? పెంతెకోస్తు ఒక పండుగ దినము అంతేగాని అది ఒక పెంతెకోస్తు సంఘము కాదు.

**2. హెబ్రీ 10:25 :** సమాజ సమావేశములను మానుకొనుటకు కొందరకు అలవాటుగా మారినప్పటికీ మనము మాత్రము ఆ సమావేశమగుటయును అలవాటును విడనాడక, సమాజసమావేశాలన్ని కూడా విశ్రాంతి దినమైన ఏడవ దినముననే జరుగుతాయి. సమాజ మందిరాలన్నీ శనివారముననే తెరవబడేవి. యెహెజ్కేలు 46:1, నిర్గమ 20:9, లూకా 4:16-31, 6:6, 13:10, యోహాను 9:14, మత్తయి 24:20. అపోస్తలుల కాలంలోనూ విశ్రాంతి దినమైన శనివారముననే ఆరాధనలు జరిగినవి. అ॥కార్య 9:20, 13:5,14,42, 14:1, 16:3, 17:2,4,10, 18:4, 19:8.సబ్బాతు రిఫరెన్సు చూపించి సండే కూడుకోమనుట సాతాను పని. షిబ్బోలెతు/సిబ్బోలెతు తేడా ఎంతో శనివారానికి ఆదివారానికి అంత తేడా ఉంది. (న్యాయాధి 12:6) రెండూ ఒకటే అనిగాని/ఏదైనా ఫరవాలేదు అని గాని సరిపెట్టుకొనవద్దు.

**3. రోమా 14:5-6 :** ఒకడు ఒక దినము కంటె మరియొక దినము మంచిదని తలంచుచున్నాడు. మరియొకడు అన్ని దినములను సమానముగా ఎంచుచున్నాడు. ప్రతివ్యక్తియు తన వరకు తానే మనసులో రూఢిపరచుకొనవలెను. ఒకానొక దినము చాలా గొప్పదని తలచువాడు సర్వాధికారి యందలి గౌరవము చేతనే అట్లు చేయుచున్నాడు. ఈవాక్యాన్ని సబ్బాతుకు/సబ్బాతు లేదని చెప్పడానికి ముడిపెడతారు.ఒకసారి మత్తయి 24:20 "మీ వలాయనము శీతకాలము నందైనను విశ్రాంతిదినమునందైనను కాకుండునట్లు ప్రార్థింపుడు." పాతనిబంధనలో శనివారమే ఆరాధన, క్రొత్తనిబంధనకొచ్చేసరికి ప్రభువే ఆదివారానికి మార్చేసాడు, ఆదివారం పునరుత్థానం దినం అని అబద్దాలు చెప్పే అబద్ధబోధకులంతా మెస్సీయ చెప్పిన మత్తయి 24:20 సంగతి ఏమి చెపుతారు? రోమా 3:4 ప్రకారం మానవుడే అబద్ధికుడు గాని మెస్సీయ సత్యవంతుడే., నీకు మానవుడు చెప్పిన మాట కావాలా? మెస్సీయ మాట కావాలా? ఈ రోజుల్లో కూడా మనుషుల్లో మంగళవారం, శుక్రవారం మంచిది కాదని, అటులనే ఏవేవో రోజులు మంచివి కాదని అంటుంటారు. అలాంటి సన్నివేశమే రోమా 14:3-6 తినుబండారాలను గూర్చి ఉపవాసం గూర్చి, వారు మాట్లాడుచున్నారే గాని సబ్బాతును గూర్చి కాదు అని (సబ్బాతు) నిత్యనిబంధన.

**4. గలతీ 4:10,11:** కొన్ని ప్రత్యేక దినములను, నెలలను, ఋతువులను, సంవత్సరములను, మీరు పాటించుచున్నారు గదా? మిమ్ము గూర్చిన నా కృషి అంతయు నిష్ప్రయోజనమేనా? చూడడానికి పరమతండ్రి బిడ్డలే. కాని క్రియల్లో వాళ్ళు ఏ బ్రతుకునుండి వచ్చారో ఆ ఆచారాలు మానరు అటులనే. గలతీయులు 4:8,9 వచనాలు చూద్దాం. గతమున మీరు ఎలోహీంను ఎరుగక నిజమైన ఎలోహీంలు కాని వారిని సేవించితిరి. కాని ఇప్పుడు మీరు ఎలోహీంని తెలిసికొని యున్నారని కాదు, ఇప్పుడు ఎలోహీం మిమ్ము తెలిసికొని యుండుటచే అని చెప్పుట సమంజసమేమో, ఏల ఈ బలహీనమైన హీనమైన ప్రావంచిన ప్రాథమిక నియమములు వంకకు మరలుచున్నారు? మరల వానికి మీరు ఏల బానిసలు కావలెనని ఆశించుచున్నారు? ఇది సౌలు గారు ఖండిస్తున్నది. మెస్సీయలోకి రాకముందు చేసినట్టే మెస్సీయలోకి వచ్చీ చేస్తున్నారు. దానిని ఆయన ఖండిస్తున్నాడు. మిశ్రత జనసమూహం. హైబ్రీడ్ సీడ్, ద్విమనస్కులాంటి డబుల్ డీలర్స్‌ని ఖండిస్తున్నాడు. 2రాజులు 17:33లో చూస్తే యావెను దయ్యాన్ని కలిపి సేవిస్తున్నారు. ఈ రోజుల్లో మనమధ్యలో ఇలాంటి రకాలు లేకపోలేదు. ఉచ్చరించేది యషువ మెస్సీయ నామమే అయినా విగ్రహారాధనకు మూలమైన బొట్లు పెట్టుకోవడం, పేర్లచివర్న కులాన్ని వదలకపోవడం, విగ్రహారాధికుల్లా వ్యభిచారం తప్పుకాదనడం, శరీర సంబంధుల్లా గ్రూపు రాజకీయాలు అన్యులకన్నా హీనమైన అబద్దాలు మాట్లాడటం, నీతి న్యాయం లేకుండా అన్యాయమే చెయ్యడం, దొరికితే దోచుకోవడం, దోపిడీలు, దౌర్జన్యాలు చెయ్యడం, మరళా పైగా పందిమాంసం తినేస్తూ పరిశుద్ధుడ్ని అనడం మొ॥గు రకాల గూర్చే సౌలు బాధపడుతున్నది.క్రైస్తవులకు ఆషాడం ఏమిటి? (ద్వితీ 24:5) కట్నం తీసుకోవడం అన్యుడి లక్షణం కాదా? యషువ మెస్సీయ నామమును బోధించేవాడు హిందూ పెళ్ళి చేసుకోవచ్చా? కట్నం తీసుకోవచ్చా? ఇలాంటి అవకాశవాదులు గూర్చే సౌలు అలా బాధపడుతున్నాడు. క్రైస్తవులు ఆచరించే జనవరి 1 క్రొత్త సంవత్సరం, గుడ్‌ఫ్రైడే, ఈస్టర్ సన్‌డే, క్రిస్టమస్ ఇవన్నీ దయ్యపు పండుగలే కదా! ఇలాంటి వాక్యమెరుగని పారంపర్యాచారుల నిమిత్తమే సౌలు బాధపడుచున్నాడు.అంతేగాని బైబిలు కాలమానములను గాని /యావె నియామక కాలములను గూర్చిగాని కాదు. ఆయన ప్రజలకు ఆయన నియామక కాలములు తెలుసు యోబు 24:1, లేవీ 23.

**5. కొలస్సీ 2:16,17 :** కనుక మీరు ఏమి భుజింపవలెనో ఏమి త్రాగవలెనో, శాసించుటకు గాని లేక పండుగ దినములు విషయమును గూర్చి నిర్ణయించుటకుగాని లేక క్రొత్త చంద్రోత్సవమును గూర్చి చెప్పుటకు గాని, విశ్రాంతి దినమును గూర్చి నిర్ణయించుటకుగాని ఎవ్వరును ప్రయత్నించక చూచుకొనుడు. ఇవి అన్నియు భవిష్యత్తులో రాబోవు వానికి ఛాయలు మాత్రమే. మెస్సీయ మాత్రమే యదార్థము.

Printed, Published and Owned by Isaac E. Kusuma and Printed at Ratna Offset, Malikipuram-533253. E.G.Dt. and Published at Malikipuram Editor Isaac E. Kusuma. All rights reserved